నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

ఆదివారం 29 అక్టోబర్ 2023 SUNDAY, OCTOBER 29, 2023 | MEDAK | పేజీలు PAGES : 12




ఎన్నికల ప్రచారంలో ప్రజలతో మాట్లాడుతున్న మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

## కాంగ్రెస్.. కకావికలం

నయవంచన కాంగ్రెస్... తడిగుడ్డతో గొంతు కోశారు..

### చిచ్చురేపిన టికెట్ల కేటాయింపు

- కాంగ్రెస్ పార్టీ తీరుపై మండిపడ్డ నేతలు
- డబ్బు సంచులు ఇచ్చినోళ్లకే పార్టీ టికెట్లు ఇచ్చారని ఆవేదన
- ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా అసంతృప్తి సెగలు
- రగిలిపోతున్న నాయకులు, కార్యకర్తలు
- టికెట్టు అమ్ముకున్నావని రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు
- టికెట్ రాని నేతలంతా అనుచరులతో సమావేశాలు
- పొన్నం ప్రభాకర్‌కు సహకరించేది లేదని సూటిగా చెప్పిన ప్రవీణ్‌రెడ్డి
- నర్సాపూర్‌లో అసంతృప్తి నేతల సమావేశం
- రెబల్‌గా బరిలోకి దిగేలా కార్యాచరణ
- పార్టీ అభ్యర్థులను ఓడించడమే లక్ష్యమని వెల్లడి
- నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు సీట్లు పెండింగ్

**ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో** అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. టికెట్ల కేటాయింపుపై నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ అధిష్టానంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బులకు ఆశపడి టికెట్లు అమ్ముకున్నావని ఏకంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 11 స్థానాలకు గాను నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు నియోజకవర్గాలు మినహా అన్నిచోట్ల కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ప్రకటించింది. పార్టీ ప్రకటించిన జాబితాలపై కాంగ్రెస్‌లో అసమ్మతి నేతలు భగ్గుమన్నారు. డబ్బులు ఉన్న వారికే పార్టీ టికెట్లు ఇచ్చిందని నాయకులు బహిరంగంగా ఆరోపించారు. కష్టపడి పనిచేస్తే పార్టీలో సరైన గుర్తింపు లేదని, నమ్మించి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ తమ అనుచరులతో అంతర్గత సమావేశాలు ఏర్పాటు చేసిసుకొని తమ కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. కొన్నిచోట్ల మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ అభ్యర్థులకు సహకరించేది లేదని తేల్చి చెప్పారు. మరికొన్ని చోట్ల రెబల్‌గా లేదా స్వతంత్రంగా బరిలో నిలిచేందుకు ఆలోచన చేస్తున్నారు. మరికొంత మంది నేతలు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామాలు చేశారు.

– సిద్దిపేట, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్య పేజీల్లో..



## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు

కాంగ్రెస్ రైతు వ్యతిరేకి

**'కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు** షురువైతయి.. కుర్చీ కోసం కొట్లాడే నాయకులకు ప్రజలను పట్టించునేంత టైం ఉంటదా.. గ్లాసులు, గిన్నెలు ఇస్తే జనం ఓటేస్తరా.. 13 ఏండ్లు కనబడకుండా పోయి, గిప్పుడొచ్చి ఓట్లేయమంటే వేస్తారా?.. ప్రజల గురించి నిత్యం ఆలోచించే సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతది.. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత ఆయనదే'.. అని మెదక్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మెదక్ మరింతగా అభివృద్ధి చెందాలంటే అందరూ తనను ఆశీర్వదించాలని కోరారు. శనివారం మెదక్ మండలంలోని రాయిన్‌పల్లి, తిమ్మనగర్, మాల్కాపూర్ తండా, శివాయిపల్లి, కోంటూరు, వెంకటాపూర్, పాషాపూర్, ఖాజీపల్లి తదతర గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించగా.. ప్రజలు బ్రహ్మరథం పట్టారు. – పాపన్నపేట, అక్టోబర్ 28

- కొట్లాటలు పెడితే ఊరుకోం..
- అభివృద్ధి కొనసాగాలంటే కారుకే ఓటేయాలి
- మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి
- గిరిజన సాంప్రదాయ దుస్తులతో ప్రచారం
- పల్లె పల్లెనా పూలు చల్లుతూ ఘన స్వాగతం

8

## నామినేషన్లకు ఏర్పాట్లు చేయాలి

### అభ్యర్థుల వ్యయ సమాచార నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలి



మెదక్‌లో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా

- గట్టి బందోబస్తుతో ప్రక్రియ కొనసాగించాలి
- నవంబర్ 7లోపు ఫాం-12(డీ) అందజేయాలి
- పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి
- అత్యవసర శాఖల సిబ్బంది, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు వినియోగించుకోవాలి
- మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా

3

## కాంగ్రెస్‌ను నమ్మితే కర్ణాటక కష్టాలే..

- నారాయణఖేడ్‌లో కర్ణాటక రైతుల ప్రచారం

2

## పోరుకు సన్నద్ధం

### నేడు నర్సాపూర్‌కు మంత్రి హరీశ్‌రావు రాక

3



నర్సాపూర్‌లోని సభా స్థలిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

- ఎన్నికల ప్రచారానికి దిశానిర్దేశం చేయనున్న మంత్రి
- కంజర్ల యాదవ్ ఫంక్షన్ హాల్‌లో సభాస్థలి
- సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

## బీఆర్‌ఎస్‌కు మళ్లీ పట్టం కట్టాలి



రాయపోల్ మండలం అనాజీపూర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

- సంక్షేమ పథకాలు కొనసాగాలంటే గులాబీ పార్టీని గెలిపించాలి
- కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే
- కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పథకాలు ఎందుకు లేవు
- రాష్ట్రంలో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం
- ఆశీర్వదించి గెలిపిస్తే నిరంతరం సేవచేస్తా
- దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

మధ్య పేజీల్లో..